
# గరుడ దర్శనం



సుబ్బన్న నాగలక్ష్మి ఇహ లాభంలేదని కూడబలుక్కొని పడగలు దింపి పుట్టమీదికి బయల్దేరబోయారు. చీమలన్నీ వాటి భాషలో హాహా

కారాలు చేశాయి. అంతలో చూస్తూ ఉండగా సుబ్బన్నకి కొంచెం ఎదరగా ఓ పెద్ద దేగ నీడ పడి ముందుగా సాగిపోయింది. బాబోయ్ అంది నాగ లక్ష్మి పైకి చూసి.

అప్పులవాడులా వుంది అన్నాడు చీమల సింహాద్రి నవ్వుతూ.

సుబ్బన్న మాటాడలేదు. నాగలక్ష్మిని వెంటేసుకుని పక్కనేవున్న పొదలో దూరి కూర్చున్నాడు. ఇపుడుగనక చీమలన్నీ ఇవతలకొచ్చేస్తే అది పైనించిచూసి, ఇక్కడేదో ఫలహారం ఉందని కిందికి దిగుతుంది అంది నాగలక్ష్మి.

అయ్యా సుబ్బన్నగారూ మీరు చాలా అద్భుతమైన నికుంజంలో ప్రవేశించారు. అదృష్టవంతులు. ఇపుడపుడే షికారు వెళ్ళరు కాబట్టి అప్పారావు కథ ముగించేస్తారా? ఆతనికి మునసబుగారు అప్పిచ్చినట్టా లేనట్టా అన్నాడు సింహాద్రి.